కాలంతోపాటు ఎదుగుతూ వచ్చిన వాళ్ళ స్నేహం చివరికే విధంగా రూపాంతరం చెందింది?

# ఎరుకలపూడి గోపీనాథ్ కథ

# దీజ్ ఆర్ జస్ట్ ఫ్యూ ఫాక్ట్స్

మానవత్వం గురించి మాటాడవల్సి వచ్చినప్పుడల్లా నాకు మొట్టమొదట గుర్తుకొచ్చే వ్యక్తి విఠల్ రావు. ఆ గుర్తుతోబాటు తప్పకుండా వస్తుంది ఓ తీయని అనుభూతి. విఠల్ రావు మాతృభాష మరాఠీ 'పూనా'నుండి చాలాకాలం క్రితం విఠల్ రావు కుటుంబం విజయవాడవచ్చి స్థిరపడిపోయింది. సౌత్ సెంట్రల్ రైల్వేలో విఠల్ తండ్రిగారు పెద్ద ఆఫీసర్ గా వుండి పదవీ విరమణ చేసారు. విఠల్ రావుకు కూడా విజయవాడలోనే జాబ్ రావడంతో— రిటైర్ మెంట్ తర్వాత తండ్రి తల్లినీ, చెల్లినీ తీసుకుని పూనా వెళ్ళిపోయినా అతనొక్కడే ఇక్కడ వుండిపోయాడు.

ఆఫీసులో ఒక సహోద్యోగిలా పరిచయమయ్యాడు విఠల్ రావు నాకు. నేను నా స్కూల్ స్టడీస్ అంతా పూనాకి దగ్గరలోని కిర్కీ (Kirkee)లో పూర్తిచేసి వుండటంవల్ల, అక్కడి ప్రాంతీయభాష రూపంలో మరాఠీతో నాకు పరిచయం ఏర్పడింది. ఆ మరాఠీ భాషా ప్రీతి— విఠల్ రావునూ నన్నూ దగ్గరకు చేర్చింది.

విఠల్ రావు స్టడీస్ అంతా విజయవాడలో — ఇంగ్లీష్ మీడియంలోనే జరిగిందనీ— ఆ స్కూల్ డేస్ లో వాళ్ళింటిపక్కన ఓ తమిళ కుటుంబం ఉండేదనీ, ఆ తమిళుల ఇంట్లోని ఓ అమ్మాయితో విఠల్ రావుకి చనువేర్పడి అది ప్రేమై పెళ్ళయిపోయిందనీ— నాతో పరిచయమైన తర్వాత అతను చెప్తేనే తెలిసింది నాకు. అతని తల్లిదండ్రులు— కావల్సిన ఇతరులు, చాలామంది చాలాచాలా రకాలుగా అతని పెళ్ళిని వ్యతిరేకించినా,



ప్రేమకు కట్టుబడి, కోరిన అమ్మాయినే అతను వివాహం చేసుకున్నాడని, అతని ద్వారానే తర్వాత తెల్సింది నాకు.

సన్నగా, బారుగా కోల ముఖంతో, ఫెయిర్‌గా మెరిసే కళ్ళతో ఎట్రాక్టివ్‌గా వుంటాడు విఠల్ రావు. చదువూ, సంస్కారం కలుపుగోలుతనమూ అతని అదనపు ఆకర్షణలు. విజయవాడలో పుట్టి పెరిగి

వుండటంవల్ల తెలుగు ధారాళంగా మాట్లాడతను. నేను మాత్రం మరాఠీలోనే అతనితో మాట్లాడటానికి ఇష్టపడతాను. ఎందుకంటే ఆ భాష నాలో బ్రతికివుండాలని ప్లస్ ఆ భాష విన్నప్పుడల్లా నాకు నా బాల్యం, నా బాల్య స్నేహితులు, నా స్కూలు, నా పాత ఇల్లూ అన్నీ గుర్తొచ్చి మదినిండా మధుర భావన నిండిపోవాలనీ.

నా స్కూల్ ఎడ్యుకేషనంతా హిందీలోనే జరిగింది. మా నాన్నగారు అక్కడ ఎమ్యూనిషన్ ఫ్యాక్టరీలో వర్క్ చేసేవారు. ఆయనగారి రిటైర్‌మెంట్ తర్వాత మేమంతా మాతృభూమికొచ్చి విజయవాడలో స్థిరపడిపోయాం. అదంతా ఓ తీపి చేదు కలగలిపిన పెద్ద కథ.

* * *

మ్యాన్ ప్రపోజెస్ అండ్ గాడ్ డిస్పోజెస్ అన్నది ప్రతి వ్యక్తికీ వర్తించని సూక్తి. తమకు కావల్సినది ఏమిటో తెల్సుకొని, దాన్ని పొంది తీరుతారు కార్యదీక్షత కలవారు.

దేవుళ్ళచాటున— దేవ్యాలచాటున— తమను తాము కించబరుచుకుంటూ బ్రతికే 'శరణార్థులు' గుడారాలు మారుస్తూ, జీవితమంతా అస్థిరంగానే బ్రతుకుతారు.

తూర్పు పడమరలనే తన ధ్యేయాలుగా సూర్యుడేం పెట్టుకోలేదుగా! అతనికి దిక్కులేలేవు. అతనిచ్చే కాంతిని— ఆ కాంతిలోని జీవాన్ని తనకు కావల్సిన విధంగా— దీక్షతో ఉపయోగించుకునే భూమిదే గొప్పతనమంతా!

ఎంత చక్కటిదీ సృష్టి!

ఎవరివల్లనౌతుంది దీని ప్రతి సృష్టి?

ఈ గ్రహాలు, నక్షత్రాలు, భూమ్యాకాశాలు, ప్రకృతి— ఓహో! ఆ సూపర్ నేచురల్ పవర్‌ని ఎంత పొగిడినా తనివి తీరదు.

ఈ సృష్టిద్వారా మనం నేర్చుకోవల్సిందల్లా పరస్పరాకర్షణ— ఇచ్చిపుచ్చుకోవడం— క్షణిక జీవితాన్ని ధన్యం చేసుకునే సన్మార్గం— క్రమశిక్షణ— ఉమ్మడి ప్రయోజనం లాంటివే.

* * *

విఠల్‌రావు పెళ్ళి చేసుకున్న అమ్మాయిది అతని మతమే, అతని కులమే!

ఆ అమ్మాయి 'అందానికి అందం'లాంటి పుత్తడిబొమ్మే!

అందంగా నవ్వుతూ, నిర్మలంగా మాట్లాడుతూ, అందరినీ ఇట్టే ఆకట్టే అయస్కాంత తరంగమే!

మరి అతని పెళ్ళికి విరోధులు ఎందుకు వీరవిహారం చేసారంటే— ఆ అమ్మాయిని అవిటిదాన్ని చేసిన 'పోలియో'తో ఆ అమ్మాయి సుగుణాలన్నీ మరుగునపడిపోవడమే!

అవును ఆ సుగుణరాశికి చిన్నప్పుడే పోలియో వచ్చింది!

చిన్నప్పుడే— 'విధి' వున్నది అని ఎవరైనా అంటే— ఆ విధే— లేదంటే తల్లిదండ్రుల అజాగ్రత్త— వింతగా, వికటంగా, విషాదరసస్ఫోరకంగా— చేసిన ఘోరం అది.

('విధి వున్నది' అనే చాలామంది విశ్వాసాన్ని ఆ విధియే వెక్కిరించిందిక్కడ)

రెండు కాళ్ళూ పన్జేయవు ఆ అమ్మాయికి. కూర్చుని వున్నప్పుడు ఆ అమ్మాయిని

చూసినవారెవరూ— స్వచ్ఛమైన ఈ స్వర్ణం లో— ఈ మేలిముత్యంలో ఏ లోటూ లేదనే అనుకుంటారు. ఉన్నదని తెల్సిన మరుక్షణం బండరాతి కసాయిగుండెకూడా మౌనంగా లోలోన రోదిస్తుంది.

విఠల్ రావుకు అన్నీ తెల్సి— కళ్ళు తెరిచే— మనసు విప్పే పెళ్ళి చేసుకున్నాడు.

కీర్తి కోసం కాదు— కనకం కోసం కాదు.

కావాలీ అనుకున్న కాంత కోసం!

విఠల్ రావంటే అందుకే నాకు— నా పవిత్ర మనోమందిరంలో నా చేతులారా నేను ప్రతిష్టించుకున్న ఆదర్శమూర్తి! మాన వతా కీర్తి! నిజంగా అతనొక అనన్యసామాన్య స్ఫూర్తి!

—అన్నార్తికి ఓ 'పూట' అన్నం పెట్టేసి
—సంవత్సరానికో సత్యనారాయణ వ్రతం చేసేసి,
—ఆరునెల్లకో అర్ధరూపాయి దానం చేసేసి,
—తిరుపతికి వెళ్ళినప్పుడు హుండీలో ఓ పదిరూపాలేసేసి,
—రోజూవచ్చే బిచ్చగాడికి అడుగుబొడుగు మిగులు అన్నం, చద్దిదీ— పాచిదీ—విదిలించే సి,
—రిక్షావాడికి ఓ పావలా ఎక్కువిచ్చేసి,
—నిరుద్యోగికి ఉద్యోగం ఇప్పించేసి,
—ఓ కన్నెపిల్లకి పెళ్ళి చేసేసి
ఫర్ టైం బీయింగ్— ధర్మాత్ముల్లా ఫోజు పె ట్టి— అయిన ధర్మ ఖర్చులనెలా రాబట్టాలోన ని కుట్రలూ, కుతంత్రాలూ చేసే బడాబ డా ధర్మాత్ములకన్నా గొప్పవాడు విఠల్ రావు!

ప్రేమకోసం ప్రాకే ఓ లతకు పందిరవ్వ డం కోసం—

తన దుస్థితిని తలచి తలచి కుంచించుకు పోయే ఓ బేల హృదయానికి అభ్యున్నతి నందివ్వడం కోసం—

ఆ హృదయానికి ఆనందం, ఆసరా



ఇచ్చి అర్థాని పరిపక్వత కోసం పాటుపడటం కోసం తనను తాను అర్పించుకున్న మహనీయుడు విఠల్ రావు!

"నన్ను పూర్తిగా నమ్మి నీ అవసరాలన్నీ నాద్వారా తీర్చుకో" అని ఎదుటివారికి అభయహస్తమిచ్చి, ఆదుకుని, ఎదుటివారు తమను తాము పూర్తిగా తనకర్పించుకునేలా చేసిన ఉన్నత వ్యక్తి.

అందుకే అతను నా సహోద్యోగి స్థితినుండి— మరాఠీ భాషాబాంధవ్యంనుండి— నా మదిలోని మహోన్నత స్థానానికి ఎదిగిన ప్రాణస్నేహితుడైనాడు.

ఒకేజాతి పక్షులు ఒకేచోట చేరినట్టు— మేమిద్దరం కల్సిపోవడానికి ముఖ్య కారణం మా మనస్తత్వమే! నా గురించి నేను చెప్పుకుంటే స్వోత్కర్ష అవుతుంది. అయినా ఒక్కమాటలో చెప్పాలంటే విఠల్ మనస్తత్వానికీ నా మనస్తత్వానికీ పెద్ద తేడా వుండదు. కొద్దిపాటిదేదైనా వుంటే పరస్పరం చర్చించుకుని ఒకే అంగీకారానికొచ్చేస్తాం.

సోషల్ స్టేటస్ కోసం ఆత్మను చంపుకుని ఎదుటివారిని ఆట పట్టించేవారూ, పైకి నీట్‌గా క్లాస్‌గా వుంటూ లోలోన మలినాన్ని పోషించేవారు, సమాజాన్ని వదిలేసి మనో సమాధుల్లోకి వెళ్ళేవారూ, క్రియాశూన్యులు, ఆగమశూన్యులు, స్వార్థపరులు, వగైరా వగైరా సామాజిక చీడపురుగులంటే మా ఇద్దరికీ అయిష్టం— అసహ్యం, కోపం!

మామీద ఒకరు జాలిచూపడం, సానుభూతి కురిపించడం, తక్కువగా మమ్మల్ని అంచనా వేయడం గిట్టదు మాకు.

నాకు తెల్సిన వాడొకడున్నాడు.

డిగ్నిఫైడ్‌గా— ఎట్రాక్టివ్‌గా డ్రస్ చేసుకుంటాడు.

నలిగిన బట్ట వాడడు. తెగిన చెప్పువాడడు. ఖాళీ పర్సువాడడు.

జీవితాన్ని మాత్రం అందంగా తీర్చిదిద్దుకోలేకపోయాడు! పరిస్థితులకి నలిగి, తెగిన గాలిపటమై— ఖాళీ పర్సైపోయాడు.

* * *

క్రిస్‌మస్ ఇవాళ!

అన్ని మతాలవారితోబాటు— మా కాలనీలో క్రిస్టియన్స్ కూడా వున్నారు. ఒక చర్చికూడా వుంది. రాత్రినుండే కళకళలాడుతున్నది చర్చి.

క్సేవియర్ ఇంటికని బయల్దేరాను!

నా భార్యకేమో పూజలూ, వ్రతాలూ, నిష్టలూ, నియమాలు, ఆచారాలు వగైరాలన్నీనూ. క్సేవియర్ మా ఇంటికొస్తే ఎలాగోలా సర్దుకుపోతుంది నా కోసం, కానీ తనను వాళ్ళింటికి రమ్మంటేనే అప్పుడప్పుడు మొరాయిస్తుంది. మొండికేస్తుంది. అతనిల్లు శుచిగా శుభ్రంగా ఉండదంటుంది. నేను పైపై పటాటోపాలకి ప్రాముఖ్యతనిచ్చే మనిషిని కాను కాబట్టే నాకు క్సేవియర్ అంతరంగంతో దోస్తీ కుదిరింది. ఇంకాకొన్నాళ్ళు పోతేగానీ పూర్తిగా నా దారికి రాదు మా ఆవిడ. ఇవాళ కూడా. ఆవిడ ఏదో సాకు చెప్తే నేనొక్కడ్నే బయల్దేరాను. నాకు తెల్సు క్సేవియర్ నా ఇబ్బందిని గుర్తించగలడని— అతడే చాలాసార్లు నాతో అన్నాడు మా ఆవిడను ఉద్దేశిస్తూ— "చెల్లెల్ని ఇబ్బంది

పెట్టకు బ్రదర్. ఆమె మెంటాలిటీ నేనర్థం చేసుకోగలను. నువ్వు మాత్రం రాకుండా మానలేవుగా— నాకదే చాలు''


సంకుచిత భావాల గిరిగీసుకుని బ్రతికే ఇల్లాలంటే మంట నాకు. భర్త అంటే సమాజంలో పదిమందితో తిరిగే వ్యక్తి అనీ— పదిమందికీ ఉపయోగపడినప్పుడే అతనికి రేపు వారు ఉపయోగపడతారనీ తెల్సుకోక— భర్త ఇంటికి వచ్చేందుకు టైమింగ్స్ పెడుతూ— క్రమశిక్షణతో మొగుడ్ని సమాజానికి దూరంగా— ఒంటరిగా— హెన్‌పెక్డ్‌లా మార్చుకోవాలని చూసే ఇల్లాలు కిరాతకురాలు. ఆమె స్వార్థం మంచికన్నా చెడే ఎక్కువ చేస్తుంది. మొగుడు దద్దమ్మ— ఇద్దరూ కల్సి పెంచే పిల్లలుకూడా లోకం తెలియని వారైపోతారు రేపు. మగాడు తిరగక చెడ్డాడని అందుకే అంటారు. చెడును ఖండించాల్సిందే. 'అతి'ని ఖండించాల్సిందే కానీ దానికి పరిష్కారమార్గం 'హోమ్‌ప్రిజన్' చేసి అసలు చెడు లేకుండా చేయడమనుకోవడం కాదు.

* * *

జేవియర్‌కూడా మా పక్క సెక్షన్‌లోనే పన్జేస్తుంటాడు ఎలక్ట్రీషియన్‌గా. నేనే ఉద్యోగం ఇప్పించానతనికి. అదే మా సాన్నిహిత్యానికి ఓ వాతావరణం కల్పించింది. ఆ వాతావరణంలో ఒకర్నొకరు అర్థం చేసుకుంటూ క్రమేపీ చాలా దగ్గరైపోయాం మేము.

అంతకుముందు— మొట్టమొదట చాలా విచిత్రంగా కలిసాడతడు నాకు. మా క్వార్టర్స్ అవతల 'ఏసునగర్'లో వుండేవాడతను. ఒక రాత్రి స్కూటర్‌పై నేనొస్తుండగా ఒక చిన్న ప్రమాదం జరిగింది.

మా సిటీలో మున్సిపాలిటీవాళ్ళు— టెలిఫోన్స్ వాళ్ళా లేదా ఎలక్ట్రిసిటీవాళ్ళు రోడ్లపై ఎప్పుడేగొయ్యి తవ్వుతారో చెప్పలేం. ఆ గోతులదగ్గర రాత్రిపూట ఓ దీపమైనా ...



## అందుకని

పార్క్‌లో రేవంత్‌ని అడిగింది రేష్మ —
''నన్ను పెళ్ళి చేసుకోనంటున్నావ్... ఎందుకని?''
''నీ చెల్లెలికి అన్యాయం చెయ్యటం ఇష్టంలేక''
''...?!''

—మురళి, చిన్న (పాల్వంచ)

పెట్టాలనే కామన్‌సెన్స్ వుండదు వాళ్ళకి. హఠాత్తుగా గోతులు తవ్వేసి పూడ్చకుండా వెళ్ళిపోతారు. గంట క్రితం బాగున్న రోడ్డు సడన్‌గా మారిపోతుంది.

నా స్కూటర్ ఓ చిన్న గోతిలోపడి— బ్యాలెన్స్ తప్పి పడిపోయాను నేను. రోజూ వెళ్ళే దారేనని కాస్త నిర్లక్ష్యంగా డ్రైవ్ చేస్తున్నాను నేను— ఇక హెడ్‌లైట్ పన్జేస్తున్నా ఏం ఉపయోగం? చిన్నచిన్న దెబ్బలు తగిలాయి నాకు. ఆ పరిసరాల్లో ఎక్కడున్నాడో అతడు— పరుగుపరుగున నా వద్దకొచ్చి నన్ను నా స్కూటర్‌నూ లేవదీసి కాస్త సుశ్రూషచేసి డాక్టర్ వద్దకు తీసుకెళ్ళాడు నన్ను. అటునుండి తానే నా స్కూటర్ నడుపుతూ మెల్లిగా మా ఇంటిదగ్గర నన్ను దింపేసి స్కూటర్ లాక్‌చేసి— కీస్ నాకిచ్చి వెళ్ళిపోయాడు.

ఆమర్నాడు ఉదయాన్నే మా ఇంటికొచ్చాడు.

''గుడ్‌మార్నింగ్ సర్! ఎలా ఉన్నారు'' అంటూ పలకరించాడు.

''ఫర్వాలేదండి— పెద్దగా ఏం తగల్లేదు'' అన్నాన్నేను. అతనికి ప్రతి అభివాదం చేస్తూ— అతని రాకకు కాస్త విస్మయం చెందుతూ.

''నొప్పులు బాగా ఉన్నాయాసర్'' అతడడిగాడు.

అసలు నొప్పులు నాకు అప్పుడే ప్రారంభమయ్యాయి. రాత్రి తగిలిన దెబ్బలకు అయినా అతని ఆత్మీయత వచనాలతో కాస్సేపు ఆ బాధమరచి ''రాత్రి మీరు చేసిన సహాయానికి థ్యాక్సండీ, పెద్దగా నొప్పులేం లేవు'' అన్నాను.

''థ్యాంక్స్ఏంటిసార్— సాటి మనిషికి ఏదో నా వంతు సాయం చేసానంతే'' అంటూ ఇల్లంతా చూపులతో చుట్టేశాడు.

''ఇంట్లో ఎవరూ లేరా సార్? రాత్రి కల్సిన ఆ పెద్దాయన ఏరీ?'' అడిగాడతనే మళ్ళీ.

''ఆయన మా పక్కింటి ఆయనలెండి. మా ఫ్యామిలీ అంతా ఊరెళ్ళారు. ఒక పెళ్ళాం ఇద్దరు పిల్లలు నాకు'' అన్నాను జోవెల్‌గా.

''పోన్లెండి మీకు ఒక పెళ్ళామైనా వుంది— నాకదీ లేదు'' అన్నాడతను అంతే సరదాగా.

కాస్సేపు రిలాక్స్ అయ్యామిద్దరం.

''లీవ్ అప్లయ్ చేసారా సర్?'' అడిగాడతను.

''చేసానండీ! లీవ్ లెటర్ వ్రాసి పెట్టానిదిగో— ఆఫీసుకి పంపాలి'' అన్నాను.

''నాకిచ్చేయండి అది. నేనిచ్చేస్తాను'' అన్నాడు.

''మీకు అటువెళ్ళే పనుందా?'' అడిగాను నేను.

''ఏంటిసార్ — మరీ మొహమాటపడ్తున్నారు మీరు. నాకటు పన్లేకపోతే— ఇదే పననుకుంటాను— అయితే మాత్రం ఏం వెళ్ళకూడదా? నేను మీ పరిస్థితిలో వుంటే మీరేం చేస్తారుసార్?''

అంటూ నా లెటర్ అందుకుని ''మళ్ళీ కలుస్తాను సార్'' అంటూ వెళ్ళిపోయాడు.

నేనేమీ మాట్లాడలేకపోయాను. అతనలా మంత్రముగ్ధునిలా చేస్తుంటే ఏం మాట్లాడేది?

అదేరోజు మధ్యాహ్నం మళ్ళీ వచ్చాడత

మే టిఫిన్ క్యారియర్‌తో.

“భోంచేసారా సార్?” అని అడిగాడు వస్తూనే.

అతనామాట అడిగేదాకా భోజనంపై ధ్యాసేలేదు నాకు. మా ఆవిడ వూళ్ళోలేని వారం రోజుల్లో రెండుమూడు పూటలు భోజనమే సహించదు నాకు. ప్రొద్దున్నే పక్కింటాయన ఇడ్లీలు పెడితే తిన్నాను. మధ్యాహ్నంకూడా వాళ్ళింట్లోనే భోజనం చేయమన్నాడు. అతి కష్టంమీద ఆయనగారి లంచ్ ఆఫర్‌ను సప్పర్‌గా పోస్ట్‌పోన్ చేసుకున్నాను. ఇల్లాలు ఊళ్ళో లేకపోతే ఈ ఆతిథ్యాలు తప్పవు నాకు. అసలిలాంటి నైబర్స్ వుంటే ఎంతో సుఖం. అందరికీ ఆ అదృష్టం వుండదు. పొరుగువారి పేరుకూడా తెలియని వాళ్ళు కోటానుకోట్లు నగరాలలో నైబరెవరో తెలియకుండా ఇక నైబర్లీ బిహేవియర్ సంగతి ఆలోచించడం అవివేకం ఈ రోజుల్లో.

నైబర్స్ ఆఫర్ గురించీ— నాకివాళ అసలు భోజనం చెయ్యాలని లేదని చెప్పాను జేవియర్‌తో.


“ఇంట్లో మా చెల్లాయి లేకపోయినప్పుడే అనుకున్నాను. మీరీ పరిస్థితిలో ఇలాంటిదేదో చేస్తారని. అందుకే ఇది తెచ్చాను సార్— ప్రత్యేకంగా మీకోసం చేయించి” అన్నాడు క్యారియర్ టీపాయ్ మీద పెడ్తూ.

“భలేవారే— ఇదంతా ఎందుకండీ ఇప్పుడు— మీరు అనవసరంగా నా కోసం చాలా శ్రమపడుతున్నారు” అన్నాను పొడిపొడిగా.

“వెజిటేరియన్ సార్ ఇది! మీరు తినకపోతే నేను బాధపడాల్సి వస్తుంది— తర్వాత మీ ఇష్టం” అన్నాడు సూటిగా నా కళ్ళల్లోకి చూస్తూ.

ఫస్ట్ ఇంప్రెషన్ ఈజ్ ది బెస్ట్ ఇంప్రెషన్— లాగుంది మా ఇద్దరి పరిస్థితి.

అతను తెచ్చినది నేను తప్పకుండా తీసుకుంటానని, అతని మానవతా హృదయానికి ఏ నొప్పీ కలగనీయననీ— అతను



## ఎందుకీ కేసు?

*18 సంవత్సరాలపాటు ఢిల్లీ సివిల్ కోర్టులో జరిగిన వాదోపవాదాల తర్వాత కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి సుబ్రహ్మణ్యస్వామి 1972లో ఢిల్లీలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో పోగొట్టుకున్న ఆర్థిక శాస్త్ర ప్రొఫెసర్ ఉద్యోగాన్ని మళ్లీ పొందగలిగారు. ఈ కేసును ఎంతో ఓపిగ్గా ఆయన భార్యే వాదించడం విశేషం! అయితే స్వామి మాత్రం రాజకీయ నాయకుడిగానే కొనసాగాలని నిశ్చయించుకున్నారట. అంటే... 18 సంవత్సరాలపాటు జరిగిన కోర్టు వాదనలన్నీ నిరర్థకమే కదా! దటీజ్ ఇండియా!*

—జూపిటర్

నామీద పెట్టుకున్న విశ్వాసాన్ని సడలించి అతణ్ణి బాధపెట్టడానికి మనస్కరించలేదు నాకు. నేనొక నిర్ణయానికి రాకముందే గబగబా అతనే ఓ ప్లేటూ— మంచినీళ్ళూ తెచ్చి నా ముందు పెట్టాడు. తెచ్చినది వడ్డించాడు. వెజిటబుల్ బిర్యానీ అది. తినేదాకా నా ముందు కూర్చున్నాడు. తర్వాత క్యారేజి సర్దుకుని "ఓకేసర్— రెస్ట్ తీసుకోండి" అంటూ వెళ్ళిపోయాడు.

నా దెబ్బలనుండి ఓ నాల్గురోజులదాకా నేను కోలుకోలేకపోయాను. ఆ నాల్గురోజులూ వివిధ రకాలుగా నాకు జేవియరే సాయపడ్డాడు.

అప్పుడే అతను నా మనస్సులో స్థానం పొందాడు!

అలాఅలా మా పరిచయం 'మీ' నుండి 'నీ'దాకా వచ్చింది. తర్వాత మాతో విఠల్ కూడా చేరాడు. మేమిద్దరమే జేవియర్ పెళ్ళికి పెద్దలమయ్యాము.

* * *

ఇవాళ ఇంటికి పిలిచాడు జేవియర్— ఫంక్షన్‌కి.

ఒక మంచి గ్రీటింగూ, ఓ కేకూ ప్యాకెని అందుకే బయల్దేరా నేను. విఠల్‌రా ఊళ్ళో లేదు లేదంటే ల్ఛేవెళ్ళేవాళ్ళం.

చీకటి పడుతున్నది. ఆ వీధిలోకి అడుగు పెట్టాను. ఆ వీధి మొదలునుండే జేవియర్ ల్లు కన్పిస్తున్నది. ప్రశాంతంగా వుంది ల్లు. గుమ్మంలోకి అడుగుపెట్టాను. భయా క నిశ్శబ్దత ఆవరించిఉన్నది. ఎందుకో ర్థం కావడం లేదు. నా మనస్సెందుకో కీడు శంకించలేకపోయింది.

"జేవియర్" పిలిచాను గట్టిగానే.

ఓ పిల్లవాడు వచ్చాడు ఇంట్లోంచి.

వాడినడిగితే తెల్పింది నాకు— అంత క్రితమే జేవియర్ వాళ్ళూరు వెళ్ళాడని అర్జంటు పనిమీద.

"ఎందుకూ?" అడిగాను నేను ఆత్రంగా.

పిల్లవాడి ముఖంలో ఏవేవో రంగులు మారుతున్నాయి.

ప్రక్కింటి అబ్బాయిలావున్నాడు. చప్పున పక్కింట్లోకి దూరి ఒకావిడను తీసుకొచ్చాడు.

నన్ను చూడగానే ఆవిడ "మీరా బాబూ! అతను లేడండీ—" సడన్‌గా... ఆమె గొంతు మారిపోసాగింది. "జేవియర్ చెల్లెలు ... 'బుజ్జి' బాబూ! తెల్సుగా మీకు..." మళ్ళీ ఆవిడ మాట ఆగిపోయింది... కళ్ళు ఒత్తుకుంటూ గద్గదస్వరంతో అంది "చచ్చిపోయింది బాబూ"

నాకు అంతా అన్‌బిలీవబుల్‌గా ఉంది.

జలపాతంలా— బాల హరిణంలా చెంగు చెంగుమని గెంతుతూ—

గోదారిలా గలగలా నవ్వుతూ తుళ్ళుతూ— మాటాడుతూ—

అందంగా— అమాయకంగా— నవ్వుతూ నవ్విస్తూ నా కళ్ళముందు తిరిగిన 'బుజ్జి'కి కాలం చెల్లిందంటే నమ్మలేకపోయాను. అదీగాక రోజూ నన్ను కలిసే జేవియర్‌లో సరదా, హుషారు— చిన్నచిన్న బాధలూ తప్ప నాకెప్పుడూ ఏ విషాదమూ గోచరించలేదు.

నన్ను నేను సంబాళించుకుంటూ అడి

గాను ఆవిడను "ఎలా జరిగిందండీ? మీరు చెప్పేది నిజమేమా?"

"పండగరోజు ఈ పచ్చి నిజం చెప్తున్నందుకు నాకు బాధగా వుందండీ— మిగతా విషయాలన్నీ మీ ఫ్రెండ్‌నే అడిగితే బాగుంటుంది" అని వెంటనే లోపికెళ్ళిపోయిందావిడ.

కాస్సేపు అలాగే వుండిపోయాను నేను. ఇక అక్కడ వుండలేక వెనుదిరిగాను నీరసంగా!

నాలో బద్దలౌతున్న ఎన్నెన్నో జ్వాలాపర్వతాలు
నా కాళ్ళకింద లావాపాతాళాలు!
కాలానికి ఇదేం వేళాకోళమో!
ఎన్నెన్ని జరిగిపోతాయి సడన్‌గా!


* * *

15 రోజుల తర్వాత మా ఇంట్లో నన్ను కలిసాడు జేవియర్.

చూపులతోనే కాస్సేపు మాట్లాడుకున్నాము.

"ఏమిటి జేవియర్? ఏమిటిదంతా? హఠాత్తుగాఎలా జరిగింది జేవియర్ ఇదంతా?" అడిగాను నేను.

"సారీ శర్మా! ఇన్నాళ్ళూ నీతో ఓ విషయం దాచాను నేను. ఎంతటి స్నేహితుడైనా అతనికి సాధ్యమైనంతవరకు ఆనందమే పంచాలనే ఆరాటంతోనే నేను నీతో దాచిన విషయమిది. నా బలహీనతలు— నా బాధలూ నేనెవరికీ పంచలేను శర్మా! నీవు నా ప్రాణ స్నేహితుడవైనా నీకు నా సుఖాలే పంచాలి, నా బాధలన్నీ నా దగ్గరవుండాలనే స్వార్థపరుడ్నిరా శర్మా! నన్ను క్షమించు— ఇది నా వీక్‌నెస్! మా బావ ముందునుండి అంతేరా! దగ్గరి సంబంధం అని పెళ్ళి చేసేసాం. చెల్లెలు వాడ్ని మార్చుకుంటుందిలే అని చేసేసాం. వాడికివున్న వ్యసనాలకు తగ్గట్టు మా చెల్లికి పిల్లలు పుట్టలేదు. పుడితే అందరినీ ఏం ఉద్ధరించేవాడో ఏమోగానీ అదే అలుసుగా తీసుకుని మరో అమ్మాయితో వుంటున్నాడీమధ్య. చెల్లి మాట్లాడితే



తిట్లూ, తన్నులూ. చాలా ఉత్తరాలు వ్రాసేది మాకు తన దినదినగండం గురించి. అంతా ఎన్నో రకాలుగా నచ్చచెప్పాము వాడికి— బతిమాలాడాము వాణ్ని—చివరకు వుంచుకున్నదాని మోజులోపడిపోయి రాను రాను వాడు పెట్టే బాధలు భరించలేక— దిక్కుతోచక— మా దగ్గరకు రావడానికి అభిమానం అడ్డొచ్చి చచ్చిపోయిందిరా శర్మా! కిరసనాయిలు పోసుకుని నిలువునా కాలిపోయిందిరా చెల్లి— నా బుజ్జి— నా బంగారు తల్లి...''ఆపై మాట పెగల్లేదు జేవియర్‌కు. చిన్నపిల్లాడిలా వెక్కివెక్కి ఏడ్వసాగాడు.

''ఉత్తరాలు రాసినప్పుడు మీరంతా ఏం చేసారు జేవియర్! బుజ్జి మనస్తత్వం తెలిసి కూడా మీరు ఆమెకు మరోవిధమైన ధైర్యం ఎందుకు చెప్పలేదు. వాడు ఏలుకోకపోయినా ... చావడం కన్నా వేరే మార్గం కూడా వుందనే నమ్మకం ఆ అమ్మాయికి ఎందుకు కల్పించలేదు'' సౌమ్యంగానే అడిగాను నేను.

''మధ్యతరగతిరా! మధ్యతరగతి మనిషి బతుకే దానికి కారణం! నా గొడవల్లో నేనుండి చెల్లి జీవితానికి సరైన న్యాయం చేయలేకపోయారా! నాకింకా బర్డెన్ అవ్వడం ఇష్టం లేకనే పాపం ఆ పసిపిల్ల— ఆ అమాయకురాలు— అలా మాటల్లో పడి కాలిపోయిందిరా శర్మా— అప్పటికీ ఒకసారి శాశ్వతంగా చెల్లిని నా వద్దకు తీసుకొచ్చేద్దామని ప్రయత్నించా. అందరూ వారించారప్పుడు. దాని భర్త ఇంకా రెచ్చిపోతాడని— అలా చేయొద్దని అన్నారు. పదిమందినీ పిల్చి పంచాయితీ పెట్టాను. వాడు తప్పులన్నీ చెల్లిమీదే నెట్టాడు. పక్క విషయాలు చూపాడు. చివరికి పెళ్ళాన్ని బాగానే చూసుకుంటానని మాటిచ్చాడు. ఆ పక్క విషయాలన్నీ నాదగ్గర మరింత డబ్బు గుంజడానికేనని నాకు తర్వాత తెల్సింది. చాలా ఇచ్చారా వాడికి. తల్లీదండ్రీ ఎలాగో లేరని చెల్లిని అన్నీ నేనై పెంచానురా అందుకే ఏ లోటూ రానివ్వలా దానికి. నా పరిస్థితి మాకు పెద్దవాళ్ళు లేరనే విషయం వాడికి బాగా కలిసొచ్చింది శర్మా! నా పెళ్ళాం పిల్లల సరదాలు మానుకుని ఆ లంజాకొడుక్కి చాలా ఇచ్చారా! చెల్లికూడా నాకు తెలియకుండా చాలా విషయాలు దాచిందిరా— లేదంటే ఇక్కడిదాకా వచ్చేది కాదు. దాని పచ్చని బతుకు అనుక్షణం అగ్నిగుండమై చివరకు చితిగుండంగా మారిపోయిందిరా! నేను వాడింటికి వెళ్ళినప్పుడల్లా మెత్తమెత్తగా—నంగనాచిలా వుండేవాడు. దొంగప్రేమ నటించేవాడు. నేనేదో ఒకటి సమర్పించుకుంటానని తెల్సు ఆ రోగ్‌కు. ఆ స్కాండ్రల్ తోడేలు బుద్ధులన్నీ నాకు తెల్సినా సర్దుకుపోతుండేవాణ్ని చెల్లి కోసం''

''కేస్ పెట్టావా వాడిమీద?'' అడిగాను నేను అతణ్ణి ఓదారుస్తూ.

''చెల్లి చివరిమాటలు చెప్పకుండానే పోయిందిరా! అయినా ఆమె వ్రాసిన ఉత్తరాలు చాలు వాణ్ని కటకటాల వెనుక తోయడానికి— వెంటనే కేస్ పెట్టాను. ఊళ్ళోలేదు వెధవ. పారిపోయాడు. వాడికి తెల్సు. 'అలుగుటయే తెలియని అజాత శత్రువు అలిగితే ఏమౌతుందో! ఊళ్ళోవాళ్ళు కూడా మనవైపే ఉన్నారు. ఆ

గొడవల్తోనే ఇన్నిరోజులు పట్టింది నాకు! నా చెల్లే పోయినతర్వాత ఈ గొడవలన్నీ ఎందుకులే అని ఓ ప్రక్క అనిపిస్తున్నా తప్పదురా వాడికి శాస్తి జరగాలి'' అన్నాడు జేవియర్ గుండెదిటవు పర్చుకుంటూ.


''మేమంతా నీతోదున్నాముురా, అధైర్యపడకు. నీలాంటి మంచి వ్యక్తికి జరగాల్సిన అన్యాయము కాదురా ఇది. ఏం చేస్తాం, అమ్మాయిని ఒకడి చేతిలో పెట్టినాక ఇక వాడిదే పెత్తనం—

చెల్లి ఎంత బాధపడి వుంటుందో పాపం! కాలమే మాన్పాలిరా నీ గాయాన్ని — మేమంతా కూడా ఏమీ చేయలేం ఆ విషయంలో— అయినా మా శాయశక్తులా కృషిచేస్తాంరా! పద ఇంటికెళ్దాం'' అంటూ అతణ్ణి బుజ్జగించి ఇంటిదాకా చేర్చాను.

తర్వాత జీవచ్ఛవంలా మా ఇంటికొచ్చి అలాగే నిద్రపోయాను. భోజనం సంగతి మా ఆవిడకూడా ఎత్తలేదు.

''బుజ్జి అలా చేసిందేమిటండీ? —అదే నా దారి ఇక?'' మా ఆవిడ మెల్లిగా నా ప్రక్కనచేరి అడిగింది.

''లేదు రమా! అదికాదు. కానీ పరిస్థితులు మనిషి విచక్షణా జ్ఞానాన్ని శూన్యం చేసేస్తాయి. ఎంతో ఆత్మ నిబ్బరం— విశాల దృక్పథం వుంటేగానీ పరిస్థితులతో పోరాడి నెగ్గలేం. ఇవాళ మనిషి తనను తాను జయించుకోగలడుగానీ సమాజంముందు ఓడిపోతాడు. సామాజిక వ్యవస్థ— కట్టుబాట్లు అలా ఏడ్చాయి ఇవాళ. పూర్వంకన్నా కొంత నయమేగాని ఇంకామారలి రమా, సమాజం ఇంకా మారాలి. మొగుడులేని పెళ్ళాన్ని, పెళ్ళికాని ఆడపిల్లనూ— కనీసావసరాలతో అల్లాడే సాటి మనిషికి చేయూతనిచ్చి ఆదరించగలిగే స్థితికి— నవసమాజం పూర్తిగా ఎదగాలి రమా! పురుషాధిక్యత— కామాంధుల దృష్టి వైఖరి మారాలి! ఆడదీ అంటే అందుకే అనే దుర్బుద్ధి, సంకుచిత బుద్ధి మారాలి! అప్పుడే తగ్గుతాయి ఇలాంటి దుర్ఘటనలు'' అన్నాను.



## పోలిక

డాక్టర్ ఆనందంగా అడిగాడు —
''నన్ను చూస్తుంటే ఎవరో దేవతా పురుషుడు గుర్తుకొస్తున్నాడా? ఎవరాయన?''

''దున్నపోతు వాహనం కలవాడు... అదేనండీ యమధర్మరాజు'' ఠక్కున చెప్పాడు పేషంట్.

—మేడిచర్ల సూర్యప్రకాశరావు (రామరాజులంక)

అలాఅలా చర్చించుకుంటూ నిద్రపో యాము.

* * *

మర్నాడు విఠల్‌రావు ఇంటికెళ్ళాను మనసు బాగోక.

ఆఫీసులో రోజూ కలుస్తున్నా ఆఫీసు పనితోనే రోజంతా గడిచిపోతుంది మాకు. ఇద్దరం వర్క్‌మైండెడ్ అవ్వడంతో వేరే ధ్యాస వుండదు మాకు ఆఫీసులో.

పై ఆఫీసర్స్ మెప్పుకోసం— కాలక్షేపం కోసం లేదా బలవంతంగానో పనిచేయడం మాకిష్టం ఉండదు.

మా ఆత్మతృప్తే మాకు చాలు మా పనిలో.

మేం పనిచేయకపోయినా అడిగేవాళ్ళు లేరు. అడిగినా సవాలక్ష సాకులు చెప్పొచ్చు. అయినా మాకది నచ్చదు.

మేం పుచ్చుకుంటున్న ప్రజల సొమ్ము (జీతం)కు తగ్గ న్యాయంచేస్తేనే ఆనందం మాకు.

జేవియర్ గురించి అతనితో మాట్లాడ్దా మనుకుంటున్నానివాళ.

స్నేహానికి ముప్పేటల హారం లాంటి వాళ్ళం మేము.

విఠల్ ఇంటికెళితే తెల్సింది అతను వాళ్ళ చుట్టాలింటికి వెళ్ళాడని— ఫ్యామిలీతో అక్కడ కల్సుకుందామని వెనుదిరిగాను.

అతని చుట్టాలు మా సెంటర్‌లోనే మేడమీద థర్డ్‌ఫ్లోర్‌లో వుంటున్నారు.

బయల్దేరాను.

మేడ చేరుతుండగానే దూరంనుండి మెట్లకింద ఆపివున్న బ్లూకలర్ రిక్షా కనిపించింది. విఠల్‌రావు మిసెస్ జ్యోతిది ఆ రిక్షా. బైటికెళ్ళేటప్పుడు చేతితో నడిపే ఆ రిక్షాయే వాడుతుంది జ్యోతి.

రిక్షా పక్కనే కలిశాడు విఠల్.

అతని కోసమే వచ్చానని అర్థం చేసుకున్నాడు.

"జ్యోతిని ఇంటివద్ద డ్రాప్‌చేసి కృష్ణా బ్యారేజి మీదికి వెళ్దాం వుండు" అంటూ చకచకా మేడపైకి వెళ్ళి కాస్సేపట్లో మెట్లు దిగుతూ కన్పించాడు.

చాలాసార్లు నేను చూసిన దృశ్యమే ఎదురైంది నాకు.

విఠల్ అడుగులో అడుగేసుకుంటూ మెల్లిగా మెట్లు దిగుతున్నాడు. అతని చేతుల్లో జ్యోతి. జ్యోతిని అలా పసిపిల్లలా ఎత్తుకొచ్చి రిక్షాలో కూర్చోబెట్టాడు అతను.

రిక్షాలో కూర్చుంటూనే "నమస్తే అన్నయ్యా" అన్నదామె నన్నుచూసి.

"బెస్ట్ విషెస్ తల్లీ!" అన్నాన్నేను. ఆ అమ్మాయికి నాలుగో నెల అని తెలిసి వుండటంతో.

"ఫర్ వాట్ బ్రదర్?" అందామె నవ్వుతూ.

"ఫర్ యు అండ్ ఫర్ యువర్ ఉడ్ బి ప్రెట్టీ బేబీ" అన్నాన్నేను.

సిగ్గుతో తలదించుకుంది జ్యోతి!

పక్కషాపులో పూలూ పళ్ళూ కొని చెల్లి చేతిలో పెట్టాను.

నవ్వుతూ పుచ్చుకుంది తను.

ముగ్గురం బయల్దేరాము. జ్యోతి రిక్షా నడుపుతున్నది. మేమిద్దరం వెనకాలే నడుస్తు

న్నాం!

ఇందాక వేనుచూసిన దృశ్యమే మళ్ళీ నా కళ్ళముందు మెదలసాగింది.

వారం వారం విఠల్ జ్యోతిని సినిమాకి తీసుకెళ్తాడు. సినిమాహాలు స్టాండ్‌నుండి హాలు లోపలి వరకు— తర్వాత హాలునుండి రిక్షా వరకు జ్యోతిని తవ చేతులమీదనే చేరుస్తాడు విఠల్.

లోకులు వారిద్దరినీ వింతగా— ఆశ్చర్యంగా— అసూయగా— ఎగతాళిగా— పిచ్చిగా— అయోమయంగా ఎలాఎలా చూస్తారోకూడా నాకు తెల్సు.

అలాంటప్పుడు ఎవర్నీ పట్టించుకోడు విఠల్. తన చుట్టూ మనుష్యులున్నారనే ధ్యాసే వుండదు అతనికి. జ్యోతియే అతని లోకం.


ఓ అవిటి బ్రతుక్కి హిమశిఖరోన్నత మానవతా పాదాలందించిన విఠల్—

నేలపై ధూళిలో— దుమ్ములో— బురదలో— ఎండలో— మలినాలలో పారాడవల్సిన బ్రతుక్కి— వెన్నెల— అమృతం— దృఢత్వం — సౌకుమార్యం, ఆత్మీయత— దైవత్వం— అన్నీ మహిలోవున్నవీ లేనివీ అయిన మంచి వరాలన్నీ ఇచ్చిన విఠల్ రోజురోజుకీ మరీ మరీ ఎత్తుకి ఎదిగిపోతున్నాడు నా మదిలో. నేను మరీ మరుగుజ్జునైపోతున్నాను అతని ముందు.

అయినా నా ఆలింగనంకోసం నా అంత క్రిందికి విఠల్ ఎప్పుడూ దిగుతూనే ఉంటాడు. అదే సంతృప్తి నాకు.

* * *

బ్యారేజిమిద జేవియర్ గురించే చాలాసేపు చర్చ జసాగింది మా మధ్య. ఆదివారాలు, శలవురోజుల్లోనే కల్సుకునేవాళ్ళం ముగ్గురం — ఇకనుండి అలాకాకుండా— కొన్నాళ్ళవరకు— జేవియర్ మళ్ళీ వర్తమానంతో కల్సిపోయేదాకా— భవిష్యత్‌పై దృష్టిసారించేదాకా రోజూ ముగ్గురమూ కలవాలని నిర్ణయించుకున్నాము.



## హెచ్చరిక

తాను ఏదయినా వివాదాస్పదమైన విషయాన్ని మాట్లాడినప్పుడు పత్రికలు దాన్ని వక్రీకరించి చెడ్డపేరు వచ్చేలా రాస్తున్నాయని కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి సుబ్రహ్మణ్యస్వామి వాపోతున్నారు. అందుకనే ఈ మధ్యనుంచి ఆయన విలేకరుల సమావేశానికి తనే ఓ టేప్‌రికార్డర్ తెచ్చుకొని తన మాటల్ని రికార్డు చేసుకుంటున్నారు! ఎవరైనా తప్పుగా రాస్తే... తాను రికార్డ్ చేసిన టేప్‌ను విన్పిస్తానని ఆయన విలేకరులను హెచ్చరించారట కూడా! ఇదేదో మంచి ఐడియాలాగానే ఉందికదూ!

—జూపిటర్

ప్రమోషన్ కోసం నేనుచేస్తున్న స్టడీస్ కొన్నాళ్ళవరకు వాయిదా వేద్దామనుకున్నాను

జ్యోతికి ఇంటి పనుల్లో సాయం చేసి త్వరగా వచ్చేస్తుంటానని అన్నాడు విఠల్.

ఇద్దరం ఇంటిదారి పట్టాము.

దారిలో మా ఇద్దరికీ తెల్సిన 'ఖాన్' కలిసాడు.

పలకరింపులు అయిన తర్వాత ఖాన్ మాతో అన్నాడు— 'దుబాయినుండి జాబ్ ఆఫర్ వచ్చింది. పదిహేనురోజులనుండి అదే హడావిడి— ఇక్కడ ఇండియాలో పదేళ్ళు కష్టపడ్డా అక్కడ ఓ నాల్గేళ్ళు కష్టపడ్డా ఒకటే— అందుకే'' అని

''దుబాయ్ లో ఎవరైనా ఉన్నారా?'' విఠల్ అడిగాడు.

''మావాడొకడు వున్నాడు విఠల్— ఏదో దూరపు బంధువు— ఎవడైతే మనకేం— నాల్గురోజులు వాడితో పనుంటుంది. తర్వాత మనమే మొనార్క్ అయిపోతాం''

ఎప్పుదు ప్రయాణం మరి'' నేనడిగాను

''ఎల్లుండే— మళ్ళీ ఓ నాల్గేళ్ళదాకా కనిపించను— మధ్యలో వస్తాననుకో— వచ్చినా అందరినీ కలవడం కుదరకపోవచ్చు''

కరెక్టే మరి— ఏదైతేనేం మంచి ఆఫరే వచ్చింది. పెళ్ళైపోయేలోపునే ఇలాంటి ఆఫర్స్ యుటిలైజ్ చేసుకోవాలి. తర్వాత వెళ్ళడం కుదరకపోవచ్చు. వుయ్ విష్ ఆల్ ది బెస్ట్ ఫర్ యు'' అన్నాను.

''థ్యాంక్స్! ఇంతకీ నీ స్కూటర్ ఏది— కొంపదీసి తాకట్టు పెట్టలేదు కదా'' అన్నాడు నాతో— పెద్ద జోక్ వేసినట్లు నవ్వేస్తూ.

''ఇంట్లో పెట్టేశాను. సరదాగా నడుచుకుంటూ బయల్దేరాం'' అన్నాను.

'పాతది అమ్మేసి మొన్ననే కొత్తది కొన్నాను.' అంటూ తన కొత్త స్కూటర్ చూపించాడు.

'!కొత్త కాంట్రాక్ట్ ఏమైనా తగిలిందా ఏంటి?' విఠల్ అడిగాడు.

''లేదు భాయ్! మీ రైల్వే కాంట్రాక్ట్స్ లో ఏం మిగలడం లేదు గురూ! బిల్స్ త్వరగా పాస్ అవ్వడం లేదు. చెకింగ్స్ ఎక్కువ— మనకి సరిపడక వదిలేసాను ఆ పన్లన్నీ— ఇది మా బాబుని బాది కొన్నా భాయ్''

బాగుంది అన్నాం ఇద్దరం.

''రాముగాడు ఎలా వున్నాడిప్పుడు?' ఖాన్ అడిగాడు.

నాకు రైల్వేస్‌లో జాబ్ రాకముందు ఒకచోట కొన్నాళ్ళు ప్రైవేట్ జాబ్ చేసాను. అక్కడ రాముతో నాకు పరిచయమయింది. ఖాన్‌కూడా మాతో పన్జేసేవాడు. తర్వాత అందరం తలొక్క దిక్కుకి విడిపోయాము.

''కొంత బెటర్‌రా ఇప్పుడు— స్టడీస్ అయిపోయాయి'' అన్నాను.

''ఒకసారి ఈమధ్య సెంటర్‌లో కలిసాడు నాకు. ఓ పాతిక అప్పివ్వమన్నాడు. మామూలేగా దర్జీ ఎప్పుడూ దరిద్రమే! ఆ డొక్కు సైకిలూ ఆ సెకండ్ హ్యాండ్ బట్టలూ— ప్లాట్‌ఫార్మ్ అవతారం— వాడూనూ ఇంకో పది సంవత్సరాలైనా మారదురా

వాడు'' అన్నాడు ఖాన్.

రాముకి తనిచ్చిన పాతిక రూపాయల గురించి మాతో చెప్పడానికీ అతణ్ణి కించబర చడానికే ఖాన్ రాము పేరెత్తినట్టు మా ఇద్దరికి (విఠల్‌కు నాకూ) అర్ధమైపోయింది.

ఇంక అతనితో మాట్లాడబుద్ధిగాక సెల వు తీసుకుని విడిపోయాం.

ఖాన్‌మాటలకు బాధ కల్గింది నాకు. ఇండియాలో వున్న పాకిస్తాన్ ప్రేమికుడత ను. మనుష్యులమధ్యనుంటూ సైతాన్‌లను అభిమానించే మనస్తత్వం కలవాడు. అతను మరో కులస్థుడనే భేదం నాకు లేదు. కానీ అతనికి వుంది.

తన అవసరానికి ఎవర్నైనా వాడుకుంటా డు. ఇండియా ఉప్పుతింటూ పాకిస్తాన్‌ని పొగుడుతాడు. క్రికెట్‌లో ఇండియా ఓడి పాకిస్తాన్ గెలిచిందంటే పార్టీ చేసుకుంటా డు. అలాంటి పార్టీలకు వాళ్ళవారినే కలుపు కుంటాడు. మనవాళ్ళు 'ఛీ' అంటారని. పైకి భారతీయుడిలా నటించినా అతనిలోని పాకిస్తాన్ దురభిమానం మాత్రం ఏదో ఓ రూపంలో అతని కంట్రోల్‌ను దాటుకుని బైటికొచ్చేస్తుంది.

రాము గొప్పతనం ఖాన్‌కేం తెల్సు. ఏదో అవసరాలకి సాటి మనిషి అని— పరిచయస్థు డని ఇతని దగ్గర డబ్బులు తీసుకున్నాడేగాని ఇతనలా బజారున టాంటాం చేస్తాడని తెలిస్తుంటే ఆకలితో చావనైనా చచ్చేవాడు రాము. అసలు ఖాన్ ఇలాంటి మేజిక్స్ చాలా చేస్తాడు. ఒకరిద్దరికీ ఎంతో కొంత విదిలించి వారి గురించి బ్యాడ్‌గా తన గురించి గొప్పగా చెప్పుకుని తృప్తిపడతాడు.

విఠల్‌కి కూడా చాలా బాధ కల్గించాయి ఖాన్ మాటలు అదే అన్నాడు నాతో.

''రాము ఔన్నత్యం ముందు ఖాన్ ధన దర్పం వెలవెలా పోతుంది శర్మా! ఎదుటి వ్యక్తి పేదరికాన్ని వ్యంగ్యంగా— క్రూరంగా— కర్కశంగా, అమానుషంగా ఎత్తిచూపడంత లో ఖాన్ ఆరితేరాడు. బతుకు విలువ,



భారం తెలియని ఫ్రీ బర్డ్ కదా! విలాసపురుషుడు! అతనికి బుద్ధొచ్చేదెప్పుడో! డబ్బే ప్రధానం అతనికి. ఇంగ్లీషులో ఓ వాక్యం వ్రాయలేడు. జీవితాన్ని చాలా ఈజీగా తీసుకుంటాడు. ఉన్నవారిచుట్టూ హుషారుగా తిరుగుతుంటాడు. వీడేం మనిషిరా బాబూ! ఒక విచిత్ర జంతువు''

''హానురా! తన కుటుంబం గురించి రాము చేసిన త్యాగాలు, జీవితంలో అతను నిజాయితీగా పడే కష్టం— క్రమేపీ ఎక్కుతున్న ఒక్కొక్క మెట్టూ, ఖాన్‌లాంటి వారికి కన్పించవు విఠల్'' అన్నాను.

అలా మాట్లాడుతూనే నన్ను మా ఇంటిదగ్గర దించేసి వెళ్ళిపోయాడు విఠల్.

* * *

ఆగిపోవడం, అలసిపోవడం, విశ్రాంతి తీసుకోవడం తెలియని కాలంలో మా స్నేహానికి పదేళ్ళ వయసొచ్చింది.

ఈ పదేళ్ళలో జరిగిన విశేషాలు అన్నీ శుభాలే.

జేవియర్ మా ఇద్దరి స్నేహం కోసం మాంసాహారం మానేశాడు.

విఠల్‌కు ఓ అమ్మాయి ఓ అబ్బాయి పుట్టారు.

మా అందరి పిల్లలూ ఒకే స్కూల్లో చదువుకుంటున్నారు.

పిల్లలుకూడా మంచి స్నేహితులైపోయారు.

ముగ్గురమూ కష్టపడి కొంత వెనకేసాము

జేవియర్ బావకు జైలుశిక్ష పడింది.

రాము మా ఊరికే సబ్ కలెక్టరై వచ్చాడు.

మేమంతా వెళ్ళి అతణ్ణి అభినందించి వచ్చాము.

అతను మా అందరి ఇళ్ళకూ వచ్చి పలకరించి వెళ్ళాడు.

ఖాన్ ఈ మధ్య పనిబడి రాము వద్దకు వెళ్ళాడు. రాము సహాయంతో తన బావమరిదికి వచ్చిన గండాన్ని తప్పించగలిగాడు.

మా ఆవిడ, జ్యోతి, జేవియర్ మిసెస్ రోజీ ముగ్గురూ మాకులాగే కలిసిపోయారు.

మా ఆవిడ తన సనాతనాచారాల సంకుచిత భావాలు వదలి విశాల ప్రపంచంలోకి అడుగుపెట్టింది.

* * *

ఆ రాత్రి చాలాసేపు నిద్రపట్టలేదు నాకు. కొత్త నైటీలో భార్యామణి కసిదీరా కవ్విస్తున్నది. ఈ మధ్య మన్మధ సామ్రాజ్యానికి అవతల బాధ్యతల డేరాలో మేమిద్దరం వుండిపోవడంతో చాన్నాళ్ళు ఎడబాటొచ్చింది మా మధ్య. ఇవాళ సతీదేవికి బాగా మూడొచ్చినట్లుంది— రతీదేవిలా నాపై పూబాణాలు రువ్వుతున్నది— దేహాణువణువు వింశరం చేసి.

నాకు మూడ్ రావడం లేదు.

నా సహకారం కోసం చూసిచూసి నిద్రపోయింది ఆమె.

నా ఆలోచనల్లో రాము నిలచాడు. కష్టపడి, చెమటోడ్చి జీవితాన్ని పండించి ఫలాలందుకుంటున్న రాము పట్టుదలకు,

కృషికి నా మెప్పులందించాను.

మహానగరంలో దారితప్పిన ఆవామంద లా అటుఇటూ పరుగులెత్తుతున్నట్లు ఖాన్ కన్పించి మాయమైపోయాడు.

విఠల్ ఫ్యామిలీ జేవియర్ ఫ్యామిటలీ తర్వాత నా స్మృతిపథంలో మెదిలారు.

అలాఅలా ఆలోచిస్తూ అందరినీ స్మరిస్తూ నిద్రలోకి జారిపోయాను.

* * *

ఓ కలొచ్చింది నాకు.

కలలో ఓ అవిటి భార్యను ఎదసింహాసనంపై ఆసీనురాల్ని చేసిన విఠల్.

అన్నీ సుగుణాలు వుండి ఏ మచ్చాలేని జేవియర్ చెల్లెల్ను— అకారణ అకాల మరణ జ్వాలల్లోకి నెట్టేసి అట్టహాసం చేస్తున్న జేవియర్ బావ—

మనిషి రూపాన్ని శరీరాన్ని కాక మనిషి ప్రేమని ప్రేమించి మానవతా పతాకాన్ని ఎగరవేస్తున్న విఠల్—

సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని సాయశక్తులా కాపాడుతున్న జేవియర్—

కాళ్ళకుమాత్రం పోలియో వచ్చిన జ్యోతి—

కళ్ళకు, హృదయానికీ పక్షవాతం వచ్చిన ఖానూ, జేవియర్ బావ..

పరిస్థితులకు మాత్రం పక్షవాతం వచ్చి— తర్వాత కోలుకున్న రాము.

ఏ జాడ్యమూ లేని మా అందరి పిల్లలూ—

ఒకరి తర్వాత ఒకరు వారే మళ్ళీ మళ్ళీ కనిపించి నేను పూర్తిగా మేలుకోగానే మాయమైపోయారు.

* * *

మరో పదేళ్ళ కాలం సాఫీగానే గడిచింది.

ఇవాళ ఉదయంనుండే మా ఇల్లంతా హడావిడిగా వుంది.

ఇవాళ విఠల్‌రావూ, జేవియరూ, రా



## పబ్లిసిటీ

డైరెక్టర్‌ని అడిగాడు నిర్మాత —
"మనం కొత్త హీరోని పరిచయం చేస్తున్నాం కదా, ఏమని పబ్లిసిటీ ఇద్దాం?"

"కాబోయే ముఖ్యమంత్రిని పరిచయం చేస్తున్నామని పబ్లిసిటీ ఇద్దాం..."


—వి.రతన్‌లాల్ (ధర్మవరం)

మూ అంతా పెళ్ళాంపిల్లలతో మా ఇంటికి వస్తున్నారు.

పెళ్ళి ముహూర్తం నిర్ణయిస్తున్నాం ఇవాళ — విఠల్ కూతురికీ, మా అబ్బాయికీ!

రేపు జేవియర్ కూతురికీ, విఠల్ కొడుక్కి పెళ్ళి జరిగినా ఆశ్చర్యపోనక్కరలేదు ఎవరూ. జరగకపోతేనే ఆశ్చర్యపడాలి!

**May our soul give us more humanity to do some more good duties and enough power to obey it's orders.**



డిజైన్: జి.దుర్గ (హైదరాబాద్)